ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 02 సంచిక - 42 పేజీలు - 04 వెల - 04/- శుక్రవారం 15 నవంబర్ 2024

## పారిశ్రామిక రంగం అభివృద్ధికి


# నూతన పాలసీలు

**ప్రభుత్వ పాలసీలపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన**

**2047 నాటికి ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్న చంద్రబాబు**

**అందుకే ఈ పాలసీలు తీసుకువచ్చామని వెల్లడి**





అమరావతి,ఆంధ్ర ప్రగతి నవంబర్ 14:
ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాలసీలపై సీఎం చంద్రబాబు సభా ముఖంగా ప్రకటన చేశారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉండాలనే ఈ పాలసీలు తీసుకువచ్చామని వెల్లడించారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని స్పష్టం చేశారు. రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉపాధి రావాలనేది ప్రభుత్వ లక్ష్యమని, పెట్టుబడి ప్రాజెక్టులు నిర్దేశిత సమయానికి మొదలయ్యేలా ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తామని చెప్పారు. పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేయాలనేది లక్ష్యమని, ఎంఎస్ఎంఈల ద్వారా రూ.50 వేల కోట్ల పెట్టుబడులు ఆశిస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్ గా మార్చాలనేది ప్రభుత్వ విధానమని తెలిపారు. అదే సమయంలో రూ.83 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు రావాలని ఆశిస్తున్నామని తెలిపారు.

**మిగతాది 2లో...**


## విజయనగరం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ రద్దు



విజయనగరం:ఆంధ్ర ప్రగతి నవంబర్ 14:
స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది.. ఎమ్మెల్సీగా ఉన్న రఘురాజు పై మండలి చైర్మన్ మోషన్ రాజు వేసిన అనర్హత వేటును హైకోర్టును రద్దు చేసింది. తనపై వేసిన అనర్హతను కొట్టివేయాలంటూ గతంలోనే హైకోర్టును ఆశ్రయించారు ఇందుకూరి రఘురాజు. దీనిపై నేడు తుదివిచారణ జరిగింది. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం మండలి ఛైర్మన్ తీసుకున్ననిర్ణయం చెల్లదంటూ తీర్పుఇచ్చింది.. దీంతో ఆయన 2027 నవంబర్ 31 వరకు ఎమ్మెల్సీ గా కొనసాగనున్నారు.ఇది ఇలా ఉంటే అనర్హత వేటును పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం ఇప్పటికే ఈ స్థానం ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసింది. నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభ కానున్నతరుణంలో హైకోర్టు తీర్పురావడంతో ఉప ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. ఈ మేరకు ఇప్పటికే విడుదల చేసిన ఉప ఎన్నిక నోటిఫికేషన్ ను రద్దు చేసింది.. రఘురాజు 2027 నవంబర్ 31 వరకు ఎమ్మెల్సీ గా కొనసాగనున్నట్లు ఎన్నికల సంఘ ప్రకటించింది..

శుభ యోగం

కార్తీక పౌర్ణమి



2లో

# డిప్యూటి స్పీకర్‌గా రఘురామ బాధ్యతలు

**స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన అయ్యన్న, బాబు, పవన్**



**నాటునాటు ఎంత పాపులరో...**

**రఘురామ రచ్చబండ అంతపాపులర్**

**ఎంపిగా ఉన్న రఘురామను**

**కస్టోడియల్ టార్చర్ పెట్టి హింసించారు.**

**ఆనాటి ప్రభుత్వ తీరును వివరించిన**

**సిఎం చంద్రబాబు**

**మిమ్ములను రాకుండా చేసిన వారే..సభకు**

**రాకుండా పోయారన్న పవన్**

అమరావతి,ఆంధ్ర ప్రగతి నవంబర్ 14:
శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామకృష్ణరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రఘురామను స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. దీంతో ఆయన డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రఘురామను చంద్రబాబు, పవన్, అయ్యన్నపాత్రుడు అభినందించారు. అనంతరం తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలో నాటు నాటు పాట ఎంత పాపులర్ అయ్యిందో.. రఘురామకృష్ణరాజు రచ్చబండ ప్రోగ్రాం రాజకీయాల్లో అంతే పాపులర్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు బాధ్యతలు చేపట్టిన తర్వాత అసెంబ్లీలో సీఎం మాట్లాడారు.**మిగతాది 2లో...**

## శాసనసభ సాక్షిగా నాతల్లిని

# అవమానించారు

**మండలిలో వైసీపీ నేతలపై మంత్రి నారా లోకేశ్ ఫైర్**

**అందుకే ఆనాడు చంద్రబాబు**

**బాయ్ కాట్ చేశారని వెల్లడి**

**జగన్ రెడ్డి కుటుంబం గురించి తాము**

**ఏనాడూ మాట్లాడలేదని స్పష్టీకరణ**



అమరావతి,ఆంధ్ర ప్రగతి నవంబర్ 14:
గత వైసీపీ పాలనలో చంద్రబాబు ప్రతిరోజూ అసెంబ్లీకి వచ్చారని, నా తల్లిని అవమానించిన తర్వాతే బాయ్ కాట్ చేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. వైసీపీ దుష్ప్రచారం చేస్తోందంటూ ఆయన ఇవాళ శాసనమండలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలిలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, వైసీపీ ప్రచారం పట్ల బదులిచ్చారు. "చంద్రబాబు సభ నుంచి పారిపోయారని వైసీపీ సభ్యులు మాట్లాడుతున్నారు. చంద్రబాబు గారు హౌస్ కు వచ్చారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అది గుర్తుపెట్టుకోండి మీరు. ఈ సభ గౌరవ సభగా మారిన తర్వాతే మళ్లీ వస్తా అన్నారు. నా తల్లిని అవమానించిన విషయం మీకు గుర్తులేదా? ఈ రోజు కావాలని సోషల్ మీడియాలో పోస్టులు కూడా అదే విధంగా పెడుతున్నారు. నా తల్లిని అవమానించలేదని మీరు ఏవిధంగా మాట్లాడతారు? మీరున్నారా హౌస్ లో? షర్మిల గారిని అవమానిస్తారు, విజయలక్ష్మి గారిని అవమానిస్తారు, నా తల్లిని అవమానిస్తారు! ఇవన్నీ గుర్తులేవా మీకు? నేను కూడా మీలాగే మాట్లాడగలను... కానీ, ఏనాడు మేం మాట్లాడలేదు. జగన్ రెడ్డి కుటుంబం గురించి మేం ఏనాడూ మాట్లాడలేదు.**మిగతాది 2లో...**

# నేడుఢిల్లీకి సిఎం చంద్రబాబు

**రేపు మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం**

అమరావతి,ఆంధ్ర ప్రగతి నవంబర్ 14:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన ఖరారు అయింది. శుక్రవారం మధ్యాహ్నం 1.00 గంటకు సీఎం చంద్రబాబు ఢిల్లీ బయలు దేరి వెళ్లనున్నారు. అందుకోసం వెలగపూడిలోని సచివాలయం ఎదురుగా ఉన్న హెలి ప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు.

**మిగతాది 2లో...**



# మీకూ మాకూ పెద్ద తేడా లేదు..

**జగన్‌పై వైఎస్ షర్మిల మరోసారి విమర్శల దాడి**

**బడ్జెట్‌పై తాము చెప్పిందే జగన్ చెప్పారని విమర్శించిన ఏపీసీసీ అధ్యక్షురాలు**

**వైఎస్ జగన్ తీరు ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుందంటూ వ్యంగ్యాస్త్రాలు**

**రాష్ట్రంలో అసలైన 'ఇన్ సిగ్నిఫికెంట్ పార్టీ' అని వైసీపీపై విమర్శలు**

అమరావతి,ఆంధ్ర ప్రగతి నవంబర్ 14:
మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, విపక్ష వైఎస్సార్‌సీపీ లక్ష్యంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. వైఎస్సార్‌సీపీ, ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరు ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బాగోలేదని, రాష్ట్ర ప్రజలకు ఉపయోగం కాని బడ్జెట్ అని వైసీపీ కంటే ముందే తాము ప్రెస్‌మీట్ పెట్టి చెప్పామని ఆమె అన్నారు. "మేము చెప్పిందే జగన్ మోహన్ రెడ్డి గారు ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి గారికి 38 శాతం ఓట్లు వచ్చినా.. అసెంబ్లీకి వెళ్లనప్పుడు మీకూ మాకూ తేడా లేదు" అని షర్మిల సెటైర్లు వేశారు.



మిగతాది 2లో...

# శుభ యోగం

# కార్తీక పౌర్ణమి



ఈసారి కార్తీక పౌర్ణమి నాడు అరుదైన శుభ సంఘటనల కలయిక జరుగుతోంది. గ్రహాల సంయోగంతో అనేక రాజయోగాల నడుమ కార్తీక పౌర్ణమి వచ్చింది. ఈరోజు పూజ, సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించుకునేందుకు శుభ ముహూర్తాల గురించి ఇక్కడ తెలుసుకోండి.
కార్తీక పౌర్ణమి పూజకు శుభ ముహూర్తం
కార్తీక పౌర్ణమి పూజకు శుభ ముహూర్తం
కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి చాలా విశిష్టమైనది. ఈరోజు గంగాస్నానం ఆచరిస్తారు. ఈ ఏడాది కార్తీక పౌర్ణమి నవంబర్ 15 శుక్రవారం జరుపుకుంటారు. దేవ్ దీపావళి కూడా ఈ రోజునే జరుపుకుంటారు. అందువల్ల కార్తీక పూర్ణిమ అత్యంత పవిత్రమైన రోజులలో ఒకటిగా పరిగణిస్తారు. ఈ రోజున ఉపవాసం, పూజలు, దానధర్మాలు మరియు గంగాస్నానానికి విశేష ప్రాముఖ్యత ఉంది.
శుభ యోగాలతో కార్తీక పౌర్ణమి
కార్తీక పూర్ణిమ, దేవతల దీపావళి నాడు అనేక శుభ యోగాలు ఏర్పడుతున్నాయి. ఈసారి కార్తీక పూర్ణిమ నాడు చంద్రుడు మేష రాశిలో ఉంటాడు. కుజుడు, చంద్రుడు పరస్పరం నాలుగో దశమంలో ఉండటం వల్ల కూడా ధనయోగం ఏర్పడుతుంది. చంద్రుడు, బృహస్పతి మధ్య ద్విద్వాష్ యోగం వల్ల సన్న యోగం కూడా ఏర్పడుతుంది. శని దేవుడు తన మూల త్రికోణ రాశిలో ఉన్నాడు. అందుకే శశ రాజయోగం కూడా ఏర్పడుతోంది.

ఆంధ్ర ప్రగతి నవంబర్ 14:

### పూజకు శుభ సమయం

కార్తీక పౌర్ణమి రోజు స్నానం, దానం, పూజకు అధిక ప్రాముఖ్యత ఉంటుంది. స్నానం చేసేందుకు ఉదయం 4.58 గంటల నుంచి 5. 51 వరకు మంచి ముహూర్తం ఉందని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఈరోజు సత్యనారాయణ పూజ చేసుకునేందుకు ఉదయం 6.44 గంటల నుంచి 10.45 వరకు ముహూర్తం ఉంది. పౌర్ణమి తిథి గడియలు నవంబర్ 15 ఉదయం 6.19 గంటల నుంచి మరుసటి రోజు నవంబర్ 16 తెల్లవారుజాము 2.58 వరకు ఉంటుంది. ఉదయ తిథి ప్రకారం నవంబర్ 15 కార్తీక పౌర్ణమి జరుపుకుంటారు. ఈరోజు ఆలయంలో నెయ్యి దీపం దానం చేయడం వల్ల అనంతమైన పుణ్యఫలం లభిస్తుంది.

### పౌర్ణమి వేళ గిరి ప్రదక్షిణం



శివం పంచభూతాత్మకం..పంచభూతాల స్వరూపుడైన శివుడు లింగరూపంలో వెలసిన 5 ప్రదేశాలే పంచభూతలింగాలు. వాటిలో ఒకటి అరుణాచలం. ఇక్కడ విశిష్టత ఏంటంటే దేవుడు కొండపై కాదు కొండే దేవుడిగా వెలసిన క్షేత్రం ఇది. ఇక్కడ శంకరుడు అగ్నిలింగంగా కొలువయ్యాడు. అగ్నితత్వానికి నిదర్శనంగా అరుణాచలం కొండ ఎర్రగా కనిపిస్తుంది. ఈ క్షేత్రంలో గిరిప్రదిక్షిణ చేస్తే సాక్షాత్తూ పరమేశ్వరుడి చుట్టూ తిరిగినట్టే. అయితే కొండచుట్టూ ప్రదక్షిణం చేయడం వల్ల ఈ మార్గంలో చాలా ఆలయాలు, తీర్థాలు ఉన్నాయి. వాటిలో 44 ప్రధానమైన ప్రదేశాలున్నాయి. ఇవన్నీ చూసుకుంటూ గిరిప్రదక్షిణ చేస్తే అద్భుతమైన ఫలితం పొందుతారు.

### భద్ర ప్రభావం ఎలా ఉంటుంది?

పంచాంగం ప్రకారం ఈ రోజున భద్రుడు ఉదయం 06:44 నుండి సాయంత్రం 04:37 వరకు ఉంటుంది. నవంబర్ 15వ తేదీ మధ్యాహ్నం 03:17 గంటల వరకు చంద్రుడు మేష రాశిలో ఉండి ఆ తర్వాత వృషభ రాశిలోకి ప్రవేశిస్తాడు. నమ్మకాల ప్రకారం చంద్రుడు కర్కాటకం, సింహం, కుంభం లేదా మీనంలో ఉన్నప్పుడు భద్ర భూమిపై నివసిస్తుందని భావిస్తారు. అటువంటి పరిస్థితిలో భూమిపై భద్ర నివాసం చెల్లదు, ఎటువంటి ప్రభావం ఉండదు.

### గంగా స్నానం ప్రాముఖ్యత

కార్తీక పౌర్ణమి నాడు శ్రీమహావిష్ణువు తన మత్స్యావతారంలో దర్శనమిచ్చాడు. హిందూ మతంలో ఈ రోజుకి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున ప్రజలు ఉపవాసం, పూజలు, దానం చేస్తారు. అదే సమయంలో కార్తీక పూర్ణిమ నాడు గంగలో స్నానం చేయడం, పుణ్యనదుల్లో దానం చేయడం వల్ల అనంతమైన పుణ్యఫలితాలు లభిస్తాయి.

### దేవతల దీపావళి ఎందుకు జరుపుకుంటారు?

కార్తీక మాసం పౌర్ణమి రోజున ప్రదోష కాలంలో కూడా దేవతల దీపావళి పండుగ జరుపుకుంటారు. ఈ రోజున శివుడు త్రిపురాసురుడిని సంహరించాడు. అందుకే దేవతలు స్వర్గంలో దీపాలు వెలిగించారు. ఈ రోజున దేవతలు భూమిపైకి వస్తారని నమ్ముతారు. వారికి స్వాగతం పలికేందుకు నేలపై దీపాలు వెలిగిస్తారు. పవిత్ర నదుల తీరాలు దీపాలతో ప్రకాశిస్తాయి. వారణాసిలో దేవతల దీపావళికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది.

### కార్తీక పౌర్ణమి శివకేశవులిద్దరికీ ప్రత్యేకం

ఉభయ క్షేత్రాల్లో పంచాక్షరీ, అష్టాక్షరీ జపాలు
కార్తీక పౌర్ణమి వేళ శైవ, వైష్ణవ క్షేత్రాలు పంచాక్షరి, అష్టాక్షరి మంత్రాల తో మారుమోగిపోతుంటాయి. ఆలయ ప్రాంగణంలో ఆకాశంలో నక్షత్రాల్లో దీపాలు మిణుకుమిణుకు మంటాయి. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించి భక్తులంతా ఆలయాల దగ్గర బారులుతీరుతారు. 365 వత్తులు వెలిగిస్తారు. దీపాన్ని ప్రాణానికి ప్రతీకగా చెబుతారు. జీవాత్మకే కాదు పరమాత్మకి కూడా ప్రతిరూపం దీపం. అందుకే ఏ శుభకార్యం తలపెట్టినా ముందుగా దీపం వెలిగిస్తారు. దేవుడిని పూజించేందుకు ముందు ఆ భగవంతుడికి ప్రతిరూపమైన దీపాన్ని ఆరాధిస్తారు. షోడశోపచారాల్లో ఇది మొదటిది. అన్ని ఉపచారాలు చేయలేక పోయినా కనీసం దీపం, ధూపం, నైవేద్యం తప్పనిసరిగా అనుసరిస్తారు. మట్టి ప్రమిదలో దీపారాధన చేసినా మంచిదే. మూడు వత్తులను నూనెలో తడిపి అగ్నితో వెలిగించిన ఈ దీపం మూడు లోకాల చీకట్లను పోగొట్టుగాక. నరకం నుంచి రక్షించే ఈ దీపానికి , భగవంతుడికి ప్రతిరూపం అయిన ఈ జ్యోతికి భక్తితో నమస్కరిస్తున్నా అని అర్థం. మూడు వత్తులు ఎందుకంటే అవి మూడు లోకాలకి, సత్త్వ, రజ, తమో గుణాలకి ..మూడు కాలాలకి సంకేతం. ఎన్నో విశిష్టతలకు నెలవైన ఈ దీపానికి కార్తీకమాసంలో మరింత ప్రాధాన్యత ఉంది. నిత్యం దీపం వెలిగించేటప్పుడు మూడు అడ్డ వత్తులు లేదా బొడ్డు వత్తులు చేసి వెలిగిస్తారు. పూజలు, నోముల సమయంలో అయిదు పోగులు, 9 పోగులు, కమల వత్తులు ఇలా వివిధ రకాల దీపాలు వినియోగిస్తారు. ఇంత విశిష్టత ఉన్న దీపాన్ని నిత్యం వెలిగించలేకపోయిన వారు కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులు వెలిగిస్తే ఏడాదంతా దీపం పెట్టిన ఫలితం లభిస్తుందని కార్తీకపురాణంలో ఉంది.
తమస్సును పోగొడుతుంది కాబట్టే... తమసోమా జ్యోతిర్గమయా అని ప్రార్థిస్తారు. అజ్ఞానాన్ని పోగొట్టి అంధకారాన్ని తొలగించే ఈ జ్ఞానం అనే దీపాన్ని కార్తీకమాసంలో వెలిగిస్తే విశేష ఫలితం ఉంటుంది ముఖ్యంగా కృత్తికా నక్షత్రంలో పౌర్ణమి ఘడియలు ఉంటాయి కాబట్టే కార్తీకం అనే పేరొచ్చింది. కృత్తిక అగ్ని సంబంధిత నక్షత్రం. అగ్నికి సూక్ష్మ రూపం దీపం..అందుకే ప్రత్యక్ష దైవాల్లో ఒకటైన అగ్నిని ఆరాధించడమే ఆంతర్యం. అగ్ని రూపంలో ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేయడమే దీపం. ఏ ఇంట్లో నిత్యం దీపం వెలుగుతుందో ఈ ఇంట ఈతిబాధలకు తావుండదు, ప్రతికూల శక్తులు అడుగుపెట్టలేవు. ఇక ఏడాది మొత్తం కుదరని వారు ఆ ఫలితాన్ని పొందడం కోసమే కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులతో దీపాన్ని వెలిగిస్తారు 365 వత్తుల దీపాన్ని శివాలయం, వైష్ణవ ఆలయంలో వెలిగించవచ్చు..అవకాశం లేకపోతే ఇంట్లో తులసి మొక్క దగ్గర వెలిగించి నమస్కరించవచ్చు. పౌర్ణమి ఘడియలు ఉన్న సమయంలో దీపం వెలిగిస్తే సరిపోతుంది. పున్నమి కాంతుల్లో వెలిగిస్తే ఇంకా శుభం..

### అష్టదిక్పాలకులు

**అధిపతులుగా 8** శివలింగాలు.. 8 నందులు ఉన్నాయి. ఆలయ ప్రధాన గోపురం రెండో ప్రాకారంలో బ్రహ్మతీర్థం నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభించాలి...గోపురం కింద శక్తి గణపతిని దర్శించుకుని బ్రహ్మతీర్థంలో నీళ్లు తలపై చల్లుకుని...బ్రహ్మలింగానికి నమస్కరించాక ప్రదక్షిణ మొదలవుతుంది...ఈ క్షేత్రానికి అధిపతి రాహువు.. ఇక్కడ స్వామిని దర్శించుకుంటే దుష్టగ్రహబాధలు తొలగిపోయి కీర్తి ప్రతిష్టలు వస్తాయని భక్తుల విశ్వాసం.

## పారిశ్రామిక రంగం అభివృద్ధికి నూతన పాలసీలు

(మొదటి పేజి తరువాయి)
"రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. అమరావతి, విశాఖ, రాజమండ్రిలో ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటవుతాయి. విజయవాడ, తిరుపతి, అనంతపురంలో టాటా ఇన్నోవేషన్ హబ్ లు వస్తున్నాయి. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల మహిళలు పారిశ్రామికంగా ఎదిగేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. డ్రోన్ దీదీ కేంద్ర పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు డ్రోన్ పైలెట్ గా ట్రైనింగ్ ఇస్తాం. వ్యవసాయ రంగంలో 10 వేల మందికి పైగా మహిళలకు డ్రోన్లపై శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలో భాగం ప్రతి ఉత్పత్తికి ఒక క్లస్టర్ ఏర్పాటు చేస్తాం. పండించే పంటకు విలువ జోడిస్తేనే అధిక ఆదాయం పొందవచ్చు. విలువ జోడించడం ద్వారా ఏపీ ప్రపంచానికే ఫ్రూట్ బాస్కెట్ గా అవతరిస్తుంది" అని చంద్రబాబు వివరించారు.

## నేడుఢిల్లీకి సిఎం

(మొదటి పేజి తరువాయి)
సాయంత్రం 3:45 గంటలకు సీఎం చంద్రబాబు ఢిల్లీ చేరుకుంటారు. ఈ ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన భేటీ కానున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారితో ఆయన చర్చించనున్నారు. అలాగే ఢిల్లీలోని బీజేపీ పెద్దలతో సైతం ఆయన సమావేశం కానున్నారు. ఇక శనివారం ఢిల్లీ నుంచి మహారాష్ట్రకు సీఎం చంద్రబాబు బయలుదేరి వెళ్లనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు పాల్గొనున్నారు. ఎన్డీయే తరఫున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. హారాష్ట్రలో ఎలాగైనా అధికారాన్ని నిలుపుకోవాలని మహాయుతీ కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. దీంతో బీజేపీ, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్ష పార్టీల అధినేతలు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ.. సూడిగాలి ప్రచారం నిర్వహిస్తున్నారు.

## శాసనసభ సాక్షిగా నాతల్లిని అవమానించారు

(మొదటి పేజి తరువాయి)
మా సభ్యులు కూడా ఏనాడూ మాట్లాడలేదు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానిస్తే చూస్తూ కూర్చోమంటారా? 2022 వరకు చంద్రబాబు ప్రతి రోజూ హౌస్ కు వచ్చారు. ప్రతి రోజూ హౌస్ లో నిలబడ్డారు. సింగిల్ గా నిలబడ్డారు సింహంలా. గుర్తుపెట్టుకోండి, పోరాడారు. నా తల్లిని అవమానించారు గనుకనే బాధ తట్టుకోలేక సభను బాయ్ కాట్ చేసి బయటకు వెళ్లారు. సభలో మా ఎమ్మెల్యేలు ఉన్నారు. అదీ మా చిత్తశుద్ధి! మరి, ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని అడుగుతున్నా. జగన్ రెడ్డి కాకుండా 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎవరిని అవమానించినా ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సమర్థించడం లేదని బొత్స అంటున్నారు. ఎవరైతే ఆ రోజు అవమానించారో వారికి టికెట్లు ఇచ్చారు కదా. అది సమర్థించడం కాదా? వైసీపీ మండలిపక్ష నేత బొత్స ఆలోచించాలి. రాష్ట్ర ప్రజలు ఆనాడు చూశారు. అన్నీ రికార్డెడ్ గా ఉన్నాయి. బొత్స ఎందుకు సమర్థిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు" అంటూ నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

## మీకూ మాకూ పెద్ద తేడా లేదు..

(మొదటి పేజి తరువాయి)
38 శాతం ఓట్ షేర్ పెట్టుకొని అసెంబ్లీకి పోకుండా వైసీపీని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'ఇన్ సిగ్నిఫికెంట్ పార్టీ'గా మార్చారని షర్మిల మండిపడ్డారు. "అసెంబ్లీలో అడుగు పెట్టలేని, ప్రజా సమస్యల కోసం సభల్లో పట్టుబట్టలేని, పాలకపక్షాన్ని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించలేని అసమర్థ వైసీపీ ఇవాళ రాష్ట్రంలో అసలైన 'ఇన్ సిగ్నిఫికెంట్ పార్టీ'. ప్రజలు ఓట్లు వేసింది ఇంట్లో కూర్చోడానికి కాదు.. సొంత మైకుల ముందు మాట్లాడడానికి కాదు. అసెంబ్లీ మైకుల ముందు మాట్లాడమని. మీకు చిత్తశుద్ధి ఉంటే నిండు సభలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సభ దద్దరిల్లేలా చేయండి" అని షర్మిల అన్నారు. ప్రతిపక్షం కాకపోయినా 11 మంది ప్రజాపక్షం అనిపించుకోవాలని వైసీపీకి ఆమె సూచించారు. ఇప్పటికీ అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేకుంటే రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. "ఎన్నికలకు వెళ్లండి. అప్పుడు ఎవరు ఇన్ సిగ్నిఫికెంట్.. ఎవరు ఇంపార్టెంట్ అన్నది తేలుతుంది కదా. వైసీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి. లేదా దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి బడ్జెట్ మీద చర్చించాలి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ సూపర్ సిక్స్ పథకాలకు నిధుల కేటాయింపుపై చర్చించండి" అని అన్నారు.

## డిప్యూటి స్పీకర్‌గా రఘురామ బాధ్యతలు

(మొదటి పేజి తరువాయి)
కొత్త బాధ్యతలో రఘురామను చూస్తుంటే సంతోషం కలుగుతోందన్నారు. 'ఒకే రోజులో ఫిర్యాదు, ఎఫ్ఐఆర్, అరెస్టు మూడూ జరిగాయి. శుక్రవారం అరెస్టు చేస్తే కోర్టు ఉండదు కాబట్టి జైల్లో పెట్టొచ్చని కుట్ర చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న రఘురామపై దాడి చేయడం దారుణం. లాఠీలు, రబ్బర్ బెల్టులతో అరికాళ్లపై కొట్టారు. కొట్టినట్టు కోర్టులో చెబితే కస్టడీకి వచ్చినప్పుడు చంపేస్తామని బెదిరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పంపి వైద్య పరీక్షలు చేయాలని కోర్టు చెప్పింది. ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నివేదికను తారుమారు చేసేందుకు యత్నించారు. వైద్యపరీక్షల నివేదిక కోర్టులో సమర్పించేందుకు ఆలస్యం చేశారు. రఘురామను తీసుకురావాలని కోర్టు చెబితే తీసుకెళ్లకుండా మొరాయించారు. చివరికి హైదరాబాద్ మిలిటరీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేశారు. ఆ నాటి సీఎం.. రఘురామకృష్ణరాజును పోలీసులతో కొట్టించి, ఆ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చూసి పైశాచిక ఆనందం పొందారు. రఘురామ ఎంపీగా పనిచేసిన ఐదేళ్లలో నియోజకవర్గానికి రానియ్యకపోతే.. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. పోరాట యోధుడిగా గెలిచిన రఘురామను అభినందిస్తున్నా. ఆ నాడు మిమ్మల్ని రాష్ట్రానికి రానీయని వాళ్లు.. నేడు మీ ముందు సభలోకి రాలేని, కూర్చోలేని పరిస్థితి వచ్చింది. ఇది.. దేవుడు రాసిన స్క్రిప్ట్' అని చంద్రబాబు అన్నారు.పారిశ్రామిక వేత్తగా, రాజకీయ వేత్తగా ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణమరాజు గుర్తింపు తెచ్చుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖపట్నంలో గల ఆంధ్రాయూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఫార్మసీ చేశారని.. డిస్టెన్షన్‌లో రఘురామ పాస్ అయ్యారు. ఎడిబుల్ ఆయిల్‌లో కూడా ఆయన వ్యాపారం చేశారు. అప్పట్లో సిరీస్ ఫార్మాను ఆయన స్థాపించారు. డిప్యూటీ స్పీకర్ 2019లో నరసాపూర్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఏదైనా ముక్కుసూటిగా రఘురామ మాట్లాడుతారు. కల్మషం ఉండదు ముందు, వెనుక చూడకుండా మాట్లాడుతారు. ఎక్కడైనా తప్పులు ఉన్నప్పుడు కుండబద్దలు కొట్టినట్టు చెబుతారు. అదే రఘురామకు ఇబ్బందులు తెచ్చింది. జగన్ ప్రభుత్వం ఏపీలో టెర్రరిజన్ని స్పాన్సర్ చేసింది. అధినేత నిర్ణయాలతో విభేదించినప్పుడు కావాలంటే పార్టీకి దూరంగా ఉంటారు. అయితే రఘురామపై జగన్ ఏవిధంగా కుట్రపన్నారో చూశాం.ముందు బెదిరించారు తర్వాత భయపెట్టారు. ఏకపక్షంగా తన సొంత ఎంపీపై లేని రాజద్రోహం కేసును నమోదు చేసి మే 14న ఆయన పుట్టిన రోజున అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందాలని అరెస్టు చేశారు. ఒక ఎంపీని పోలీసు కస్టడీలో టార్చర్ చేయడం సీఐలు, ఐపీఎస్ అధికారులు దీనిలో పాల్గొనడం దేశంలో ఇదే మొదటిది, ఆఖరు సంఘటన కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ హయాంలో శుక్రవారం వస్తే ఎక్కడికక్కడ కూల్చివేతలు, అరెస్టులు చేశారు. గుంటూరు సీఐడీ ఆఫీసులో అయిదుగురు ముసుగులో వచ్చి రఘురామపై విపరీతంగా దాడి చేశారు. కాళ్లు కట్టి లాఠీలు, రబ్బర్ బెల్ట్‌తో ఐదుసార్లు అరికాళ్లపై గుర్తించలేని విధంగా కొట్టారు. అప్పటికే ఆయనకు హార్ట్ సర్జరీ అయ్యింది. అలాంటిది ఆయన పడుకున్న మంచంపై.. ఆయన గుండెలపై కూర్చొని హింసించారు. మంచానికి ఉండే కాళ్లు కూడా విరిగిపోయాయి. మామూలుగా సీఆర్పీఎఫ్ సెక్యూరిటీ కూడా లేకుండా పంపించేశారు. రచ్చబండ పెట్టి మాజీ ముఖ్యమత్రి జగన్ బెయిల్ రద్దు చేయమంటావా అన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్, హెడ్ కానిస్టేబుళ్లను బయటకు పంపి ముసుగు వేసుకొని వచ్చారు. సాయంత్రం వరకూ కోర్టులో రఘురామ కేసును విచారించకుండా ఆలస్యం చేశారు. ఆరోజు సాయంత్రం 5 గంటలకు గుంటూరు కోర్టులో విచారణ చేయించారు. కస్టడీలో కొట్టిన విషయం కోర్టులో చెబితే.. మళ్లీ కస్టడీకి వస్తావు చంపేస్తామని రఘురామను బెదిరించారు. మేజిస్ట్రేట్ వద్దకు వచ్చాక ధైర్యం చేసి రఘురామ ఆయన కాళ్లు చూపించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు పంపి రిపోర్టులు ఇవ్వాలని అడిగారు' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. 'నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో మిమ్మల్ని అడుగు పెట్టనివ్వమని ఛాలెంజ్ చేసిన వాళ్లే ఈ రోజు మీ ముందు సభలో అడుగు పెట్టలేకపోయారని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కర్మ అంత బలంగా ఉంటుందని పవన్ కల్యాణ్ అన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రఘురామకృష్ణరాజుకు పవన్ అభినందనలు తెలిపారు. ఆయన పోరాట పటిమను కొనియాడారు.
'ఉండి నియోజకవర్గం నుంచి 56వేల పైచిలుకు ఓట్లతో గెలిచి మీరు అసెంబ్లీకి వచ్చారు. గత ప్రభుత్వం రాజకీయాలను నేరమయం చేసింది. నేరస్థులు అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో మొన్నటి వరకూ చూశాం. గత ప్రభుత్వంలో అందరూ ఏదో రకంగా ఇబ్బందులు పడ్డారు. రాజకీయాల్లో నేరస్థులకు స్థానం ఉండకూడదు. దురదృష్టవశాత్తూ 2019లో నేరస్థులు అధికారంలోకి వచ్చారని పవన్ అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 15 నవంబర్ 2024

## క్రీడభారతి ఆధ్వర్యంలో దిగ్విజయంగా ముగిసిన డబుల్ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు..!

**-క్రీడాకారుల బహుమతి కార్యక్రమానికి గురురాజ విద్యాసంస్థ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి.**

**-రాయలసీమ జోన్ క్రీడభారతి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి.**

**-నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షుడు శాంతినికేతన్ విద్యాసంస్థల సుధాకర్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14: నంద్యాల పట్టణం లోని రామకృష్ణ డిగ్రీ కళాశాల క్రీడా క్రీడా మైదానంలో క్రీడభరితి ఆధ్వర్యంలో షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు దిగ్విజయంగా ముగిసిన షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో విజేతలగా నిలిచినటువంటి క్రీడాకారులకు బహుమతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి రాయలసీమ జోన్ క్రీడాభారతి అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణారెడ్డి క్రీడాభారతి అధ్యక్షుడు శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి హేమంత్ ఉపాధ్యక్షులు శ్రీమతి మహేశ్వరమ్మ ట్రెజరర్ రమేష్ బ్యాడ్మింటన్ కోచ్ నాగార్జున రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు ముఖ్యఅతిథి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ క్రీడాభారతి వలన మన నంద్యాల పట్టణంలో జిల్లా రాష్ట్రస్థాయి క్రీడలకు ప్రోత్సహిస్తుంది బ్యాడ్మింటన్ విభాగంలో విజేతలకు బహుమతులను అందజేశాడు.

## 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించండి

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 14: 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో అందరికీ క్యాన్సర్ వ్యాధి పరీక్షల నిర్వహణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ సంబంధిత క్యాన్సర్ వ్యాధి పరీక్షలు చేయించుకుని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి తగిన సలహాలు, చికిత్సలు తీసుకోవడం వల్ల ద్వారా భవిష్యత్తులో జరిగే దుష్పరిణామాలను నివారించుకోవచ్చన్నారు. ప్రస్తుతం మన జీవన విధానంలో ఆరోగ్య అలవాట్లు మారుతున్న నేపథ్యంలో నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ మొదలైన అసంక్రమిక వ్యాధులు అధికంగా వస్తున్నాయన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు ఒక బృందంగా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ప్రాథమిక పరీక్షలు నిర్వహించలాన్నారు. వ్యాధి నిర్ధారైన వ్యక్తులను సంబంధిత డాక్టర్లకు వైద్య చికిత్సల నిమిత్తం చూపించాలన్నారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ గుర్తించిన మహిళను కలెక్టర్ పరామర్శించారు. అలాగే 18 సంవత్సరాలు పైబడిన వారికి మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. డీఎంహెచ్వో వెంకటరమణ, డాక్టర్లు జగదీష్, కాంతారావు, శ్రీజ, అఫ్రాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగును ప్రోత్సహించండి

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 14: జిల్లాలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు రైతుల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం పాణ్యం మండలం అనపూరు గ్రామంలో మిబిల్స్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద చిరుధాన్యాలను క్రమబద్ధీకరించి మార్కెటింగ్ కల్పించేందుకు శ్రద్ధ తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. నందవరం చౌడేశ్వరి రైతు ఉత్పత్తిదారుల సాగు చేసిన జామ తోటను కలెక్టర్ పరిశీలించారు. నవీకరణ పద్ధతులు, మార్కెటింగ్ , సమీకృత యాజమాన్య పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలన్నారు. అధిక దిగుబడి, ఆదాయం వచ్చే ఉద్యాన పంటల సాగు చేపట్టేందుకు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రఫీ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:నంద్యాల పట్టణంలోని సంజీవ నగర్ దగ్గర ఉన్న శాంతినికేతన్ స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన రఫీ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల నిర్వాహకుడు డాక్టర్ ఎస్ మహమ్మద్ రఫీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని రఫీ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్ అధినేత సుధాకర్ జాకీర్ హుస్సేన్ , జైలాన్ ఇసుక చాంద్ , వేద సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాల అకాడమీ రవీంద్ర పాఠశాలలో ఘనంగా బాలలదినోత్సవ వేడుకలు





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14: బాల అకాడమీ రవీంద్ర పాఠశాలలో బాలలదినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గౌరవనీయులైన డా. ఇంటి ఆదినారాయణ మరియు పాఠశాల ఫౌండర్ ఎం.సి . కొండయ్య , కొప్పుల. ప్రసాద్ విచ్చేసారు. నెహ్రు చిత్రపటానికి పూలమాల అలంకరించారు. ముందుగా డా. ఇంటి ఆదినారాయణ గారు మాట్లాడుతూ నేటి తరానికి నేహ్రుగారి జీవితం ఒక ఆదర్శప్రాయం అని పిల్లలు చిన్నప్పటి నుంచి మంచి విలువలను అలవర్చుకొని దేశానికి ఉన్నత విలువలు కలిగిన పౌరులుగా ఉండాలని తెలియజేసారు ఈ కార్యక్రమానికి విచ్చేయడము ఆనందకరంగా ఉందని తెలియజేసారు. పాఠశాల ఫౌండర్ ఎం.సి . కొండయ్య మాట్లాడుతూ నెహ్రుగారు పిల్లల విద్య గురించి వారి బంగారు భవిష్యత్తు గురించి నేటి బాలలే రేప్పటి పౌరులు అని తెలియజేశారని పిల్లల ఉన్నతి కి కృషి చేసారని తెలియజేసారు.కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ నెహ్రు జీవితాన్ని నేటి పిల్లలు మనస్పూర్తిగా తీసుకోవాలని తెలియజేస్తూ పిల్లల గురించి ఒక కవితను వినిపించి స్కూల్ గ్రంధాలయానికి కొన్ని పుస్తకాలను అందజేసారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ , నెహ్రు కి చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన వారి గురించి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. చిన్నారి చేతులు పనులు చేసి అలసిపోకూడదని వారు బాగా చదివి మంచి పౌరులుగా మెలగాలని వారి ఆశయం అని తెలియజేశారు. ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ పండిట్ నెహ్రుగారు మన భారతదేశానికి మొదటి ప్రధాని అని, వారు మహాత్మగాంధీ అడుగు జాడలలో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేశారని తెలిపారు. నెహ్రుగారు బారిస్టర్ పట్టభద్రుడని కాని ఆయనకి ప్రజాసేవ చేయాలని బలమైన కోరికవల్ల రాజకీయాలలోకి ప్రవేశించి ప్రజాసేవ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలువైన మాటలను మననం చేశారు. ఇంతమంచి మాటలు చెప్పిన ఆయనకు ఎప్పటికి గుండెలలో నిలుపుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులని అభినందించి వారికి మిఠాయిలు పంచి పెట్టారు. ఆటలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ముఖ్య అతిధులకు గౌరవంగా సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో డా. ఇంటి ఆదినారాయణ , ఎం. సి. కొండయ్య, కరస్పాండెంట్ ఏమ్. జి.వి . రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత, కొప్పుల. ప్రసాద్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయండి

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 14: సహకార సంఘాలలోని లోటుపాట్లను అధిగమించి సహకార సంస్థల బలోపేతానికి సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని జెవిఆర్ నగర్ హౌస్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ ఆవరణంలో 71 వ అఖిలభారత సహకార సంఘాల వారోత్సవాలలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సహకార పతాకాన్ని ఆవిష్కరించి జిల్లాలో అఖిల భారత సహకార ప్రారంభోత్సవాలను ప్రారంభించారు. జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య, జేవిఆర్ నగర్ సిహెచ్ బిఎస్ సంఘ అధ్యక్షులు నారాయణ, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జనరల్ మేనేజర్ శివలీల, విజయ డైరీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, కోయిలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సముద్రాల శ్రీనివాసరావు, రాష్ట్ర సహకార యూనియన్ ప్రతినిధి ఎన్ నర్సింహారెడ్డి, సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు, గ్రామ ఐక్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి అన్ని సంఘాల పాలకవర్గ సభ్యులు, సహకార శాఖ అధికారులు, బ్యాంకు సిబ్బంది, ప్రాథమిక సహకార సిబ్బంది తమ వంతు కృషి చేయాలన్నారు. సహకార చట్టాలకు, బైలాలకు సంఘ సభ్యులు లోబడి పనిచేస్తూ సహకార సంఘాల అభివృద్ధికి దోహదం చేయాలని కలెక్టర్ తెలిపారు. సహకార సంస్థల నిర్వీర్యానికి అవకాశం ఇవ్వకుండా సహకార సంస్థలలోని లోటుపాట్లను అధిగమించి అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. సంఘాలలోని ఆడిట్ విచారణ అంశాలలో తప్పు చేసిన వ్యక్తులకు దండన ఇవ్వడంలో కూడా సహకార సంఘాలు వెనకబడ్డాయన్నారు. సహకార సంఘాల కంటే కమర్షియల్ బ్యాంకులు ఆర్థికంగా ఎంతో ముందుకు వెళ్తున్నాయన్నారు. సహకార సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు అన్ని అన్ని సంఘాల పాలకవర్గ సభ్యులు, సహకార అధికారులు సమిష్టి కృషిచేసి సహకార సంఘాల బలోపేతానికి విశేష కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. అలాగే 71 వ అఖిలభారత సహకార సంఘాల వారోత్సవాలను ఈనెల 20వ తేదీ వరకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అంతకుముందు సహకార గీతాలాపనలో పాల్గొన్న విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.

## ఇసుక నిల్వ డిపోలకు మినరల్ డీలర్ లైసెన్స్ మంజూరు.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 14: జిల్లాలో ఇసుక రీచ్ లు లేనందున ఇసుక వినియోగదారుల సౌలభ్యం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రైవేటు వ్యక్తులకు మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎండియల్ లైసెన్స్ డీలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకున్న డీలర్లను లాటరీ డిప్ ద్వారా నిర్ధారించేందుకు నిర్వహించిన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఇసుక వినియోగదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను సూచించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో ఇసుక రీచ్ లు లేనందున నంద్యాల, బనగానపల్లి, ఆళ్లగడ్డ, నందికొట్కూరు నియోజకవర్గాలలో ఇసుక నిల్వ కేంద్రాల ఏర్పాటు నిమిత్తం పత్రికా ప్రకటన ఇచ్చి డీలర్ షిప్ దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఇందులో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో 20 మంది దరఖాస్తు చేసుకోగా నలుగురు వ్యక్తులు మాత్రమే డిప్పు ద్వారా ఎంపిక చేసేందుకు అర్హత కలిగి ఉన్నారన్నారు. నలుగురు వ్యక్తులలో లక్కీ డిపో ద్వారా షేక్ అబ్దుల్ కుద్దూస్ కు ఇసుక డిపో లైసెన్స్ మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే బనగనపల్లి లో మద్దూరు రవి మాత్రమే దరఖాస్తు చేసుకోగా అర్హత మేరకు అతనికే మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆళ్లగడ్డలో రామ్ శేఖర్ రెడ్డి, నందికొట్కూరులో అలవాల బాల వెంకట సురేష్ లు దరఖాస్తు చేసుకోగా అర్హత మేరకు ఎం డి ఎల్ లైసెన్స్ మంజూరు చేస్తున్నామన్నారు. ఇసుక నిల్వ కేంద్రాలలో ప్రతిరోజు కనీసం ఐదు టన్నుల ఇసుక నిలువ పెట్టుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం సిమెంట్ రోడ్లు, బిటి రోడ్లు, గుంతలు పూడ్చడం, గృహ నిర్మాణాలకు ఇసుక పెద్ద మొత్తంలో అవసరం అవుతుందని ఈ మేరకు ఇసుక వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా నిల్వ కేంద్రాలలో ఇసుక నిల్వ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇసుక నిల్వ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నిరంతరం నిఘా ఉంచుకోవాలన్నారు. నంద్యాల, బనగానపల్లెలో టన్ను ఇసుక 884 రూపాయలు, ఆళ్లగడ్డలో టన్ను ఇసుక 719 రూపాయలు, నందికొట్కూరులో టన్ను ఇసుక 744 రూపాయల చొప్పున ప్రభుత్వం నిర్ణయించిన ధరకే వినియోగదారులకు ఇసుక విక్రయించాలన్నారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన భూగర్భ గనుల శాఖ ఏడి వేణుగోపాల్, ఆర్డీఓ విశ్వనాధ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, గ్రౌండ్ వాటర్ డిడి రఘురాం, డిపిఓ జమీవుల్లా, ఆర్టీఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘాల ఎన్నికల వాయిదా

**-ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్ణయం.**

**-తహసిల్దార్ పుష్ప కుమారి.**



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల,నవంబర్14 : మండల పరిధిలోని సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడినట్లు తహసిల్దార్ పుష్ప కుమారి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగునీటి ఎన్నికలు వాయిదా వేయడంతో తిరిగి ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామన్నారు. ఓటర్ల జాబితాలను సరిచూసుకోవాలని తహసిల్దార్ పుష్ప కుమారి తెలిపారు. మండలంలోని కేసి కెనాల్, తెలుగు గంగ, చెరువుల సాగునీటి సంఘాల ఎన్నికల జాబితా వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటమన్నారు. ఇందుకు సంబంధించి ఓటర్ల జాబితాలను తిరిగి గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయం వద్ద మరల అందుబాటులో ఉంచుతామన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో సరీ చూసుకోవాలని సూచించారు. మార్పులు చేర్పుల అభ్యంతరాలను మరల నిర్ణయిస్తామని తహసిల్దార్ పుష్ప కుమారి తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జగన్ ప్రభుత్వంలో మైనార్టీలు బయటికి రావాలంటే భయపడేవారు..!

- టిడిపి జండా పట్టుకోవాలంటే బయపడేరోజుల్లో మైనార్టీలకు అండగా నిలబడ్డాను.
- బిజెపి అలయెన్స్ ను మైనర్టీల్లో భయాన్ని తొలగించాను.
- రాష్ట్రం బాగుండాలని కూటమి ప్రభుత్వానికి మైనార్టీలు మద్దతు ఇచ్చారు.
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు.






ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:
రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయంలో మైనార్టీలు బయటకి రావాలంటే బయపడే రోజుల్లో,టిడిపి జండా ధైర్యంగా పట్టుకోవాలని మైనార్టీలకు అండగా నిలిచానని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్థాక్ అహమ్మద్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంలో నంద్యాల పట్టణానికి చెందిన ముస్తాక్ అహమ్మద్ కు రాష్ట్ర పదవి వరించడంతో మొదటి సారి నంద్యాలకు చేరుకున్నారు.నూనె పల్లె కు చేరుకోవడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయనకు పూలవర్షం కురిపించి,గజమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.పురవీధుల్లో రాష్ట్ర పదవి వచ్చేందుకు కృషిచేసిన నంద్యాల ప్రజల కు అభివాదం చేస్తూ ర్యాలీగా బయలుదేరారు.అనంతరం పద్మావతి నగర్ లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి జగన్ ప్రభుత్వంలో మైనార్టీలు బయటకు రావాలంటే బయపడేవారని అన్నారు.మైనార్టీలు ఎందరో టిడిపికి వీరాభిమానులు ఉన్నా వైసిపి ప్రభుత్వ వైఖరికి టిడిపి జండా పట్టుకోవాళంటే మైనార్టీలు బయపడే స్థితికి వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆరోపించారు.కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే మైనార్టీల సమస్యలు తీరుతాయని రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలకు తెలియజేసి ధైర్యం నింపానని అన్నారు.వైసిపి ప్రభుత్వం మైనార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు బిజెపి పొట్టు ను అస్త్రంగా వాడు కుందని విమర్శించారు.బిజెపి అలియెన్స్ కు బయపడవద్దని మైనార్టీలకు రాష్ట్రమంతా తిరిగి చెప్పడంతో మైనర్టీలతో పాటు అన్ని వర్గాలు జై కొట్టడంతో భారీ స్థాయిలో విజయం సాధించారని అన్నారు.రాష్ట్రం బాగు పడాలన్నా ,అభివృద్ధి జరగాలన్న విజన్ లీడర్ చంద్రబాబు తోనే సాధ్యం అని ప్రజలందరూ నిరూపించారని అన్నారు.రాష్ట్ర భవిష్యత్తు,ప్రజలకోసం ప్రాణాలకు తెగించి పోరాటాలు చేశానని అన్నారు.రాష్ట్రంలో వైసిపి పాలనలో మైనారిటీలపై ఎక్కడ దాడులు జరిగినా వారికి మద్దతుగా నిలచానని అన్నారు.నంద్యాల పట్టణంలో అబ్దుల్ సలాం కుటుంభం ఆత్మహత్య చేసుకుంటే 20 రోజులు ఏకధాటిగా ధర్నాలు చేసిన విషయం గుర్తుచేశారు.మిస్బా ఆత్మహత్య చేసుకుంటే పలమనేరు డిఎస్పీ కార్యాలయం ఎదుట 500 మందితో ధర్నా చేశానని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని సంఘటనల్లో ధైర్యంగా వైసిపి ప్రభుత్వానికి భయపడకుండా పాల్గొనడం వల్ల నా పై అక్రమకేసులు బనాయించారని అన్నారు.నంద్యాలలో వైసిపి ప్రభుత్వంలో మదరసా ను కక్ష కట్టి మూఇంచారని అన్నారు.ఎన్నో పోరాటాల ఫలితం ,నన్ను గుర్తించి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువా కప్పి ,పుల మాలలు వేసి, బొకె లు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఖాజా ఫరీద్, టిడిపి సీనియర్ నాయకులు ఖాజా మౌలానా, ఇస్మాయిల్, అబ్దుల్ రషీద్, ఎస్ఎండి రఫీ మౌలానా ముస్తఫా అహ్మద్ యువసేన, భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకే కార్మికులు ఐక్యం కావాలి

ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల నవంబర్ 14:
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజలకు సేవలు చేస్తున్న రంగాలను పెట్టుబడిదారులకు కార్పొరేషన్ లాభాలను అర్జించుకోండని తలుపులు తెరవడం వలన ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు అంధకారమైందని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే అంటూ ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే జోనల్ కాన్ఫరెన్ను జయప్రదం చేయడం కోసం ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి ప్రారంభమైన కళాజాత నంద్యాలకు విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం కళాజాత బృందానికి పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ రమేష్ బాబు,అధ్యక్షులు వి ఆర్ యస్ శుక్ల, ఎల్ ఐఎ ఎఫ్ఎస్ఈ జెడ్ యూనీయన్ నాయకులు శ్రీనివాసరెడ్డి సిఐటియు పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, కోశాధికారి పి వెంకట లింగం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెరవాటి రాజా, ఎం ఆర్ నాయక్ లతోపాటు సిఐటియు నాయకులు, కార్యకర్తలు ఎల్ఐసి ఉద్యోగులు ఏజెంటు లు పాల్గొనడం జరిగింది. కళ జాత ప్రధాన ఉద్దేశం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి ప్రభుత్వం చేయాల్సిన కర్తవ్యాల తో పాటు ప్రజలకు ఏ విధమైన సేవలు అందిస్తున్నామో నాటిక ద్వారా వివరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎల్ఐసి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి రమేష్ బాబు అధ్యక్షత వహించగా అనంతరం నంద్యాల ఎల్ఐసి మేనేజర్ శివశంకర్ కుమార్,జోనల్ కార్యదర్శి తిరుపతయ్య,హైదరాబాద్ కార్యదర్శి మద్దిలేటి , సిఐటియు పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, లియాఫీ ఏజెంట్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి లో మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి ప్రభుత్వాలు కృషి చేయాలి తప్ప ప్రైవేట్ పరం చేయడం ద్వారా సమాజం చాలా నష్టపోయే ప్రమాదం ఉందని సమాజంలో ఉన్న ప్రజలంతా ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడి పెడుతున్నారంటే రాబోయే కాలంలో తన కుటుంబాన్ని కాపాడుకునేందుకే ఆలోచన చేస్తున్నారని అలాకాకుండా ప్రైవేటు సంస్థలలో పెట్టుబడి పెడితే ఎప్పుడు దివాలా తీసి బోర్డు తిప్పేసి వెళ్లిపోతారా అనే భయంతో ఇతర ఇన్సూరెన్స్ లు ఎన్ని ఉన్నా ఎల్ఐసి ని ప్రజలంతా ఆదరించి అగ్రస్థానంలో నిలిపి లాభాలను చేకూర్చేలా ప్రజలు సహాయం చేస్తున్నారని ప్రజలకు అదే విధంగా ఏ విధమైన ఇబ్బందులు కలకుండా ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా స్వేచ్ఛగా ఇన్సూరెన్స్ చేస్తూ వారి మరణం అనంతరం వారి కుటుంబానికి అందేలా చేయడం జరుగుతుందని అన్నారు ప్రభుత్వానికి అప్పు ఇచ్చే అంత లాభాల్లో ఉన్న ఎల్ఐసి ని ప్రైవేట్ పరం చేయడం దుర్మార్గమని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో బ్యాంకులు రైల్వే విమానయానం రక్షణ అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులంతా ఐక్యమై కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని ఈ పోరాటాలను బలోపేతం చేయడం కోసం కార్మికులంతా కలిసి ఉద్యోగులతో ఉద్యమాలను ఉధృతం చేయాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు.





## మహిళల్లో సామాజిక ఆర్థిక చైతన్యం నింపండి

### -తప్పులు చేస్తే వదిలేది లేదు : జిల్లా పిడి.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల నవంబర్ 14: మండల కేంద్రంలోని ఎంఎంఎస్ కార్యాలయంలో ఈసీలు,సీసీలు, ఇతర వెలుగు సిబ్బందితో గురువారం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డిసమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ పొదుపు మహిళల్లో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం నింపే కార్యక్రమాలను వెలుగు సిబ్బంది సీసీలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకొని ఆర్థికంగా మహిళల యొక్క కుటుంబాలను మహిళా సంఘాలను బలోపేతం చేయాలని పిడి ఆదేశించారు విధి నిర్వహణలో వివోఏలు గాని వెలుగు సీసీలు గాని సిబ్బంది గాని అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని పిడి హెచ్చరించారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:
ఈరోజు నంద్యాల హరిజన పేటలో ఉన్న ప్రభుత్వ మహాత్మా గాంధీ ప్రాథమిక పాఠశాల నందు చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు నెహ్రూ చేసిన సేవలను గుర్తు చేశారు. ఐఎంఏ సెక్రెటరీ డాక్టర్ పనిల్ కుమార్ ,చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నయన్ బాబా దేశభక్తి పట్ల స్వాతంత్ర ఉద్యమంలో నెహ్రూ సేవలను కొనియాడుతూ పిల్లలకు చిన్నచిన్న ప్రశ్నలతో ఆకట్టుకుంటూ బహుమతులను ఇవ్వడం జరిగింది.పిల్లలకు అవసరమైన పుస్తకాలు, నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు అలాగే మిఠాయిలు పంపిణీ జరిగింది. స్కూల్ టీచర్లు గాలయ్య, నాయుడు, మల్లికార్జున, సరోజమ్మ , పాఠశాల బాలలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే విద్యార్థులను రెడ్ క్రాస్ కార్యక్రమాలపై భాగస్వాములను చేద్దాం.!

### -జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్ధనరెడ్డి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:
విద్యార్థి దశ నుండే విద్యార్థులను రెడ్ క్రాస్ కార్యక్రమాలలో భాగస్వాములను చేద్దామని జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్ధనరెడ్డి పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డిఇఓ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండే ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని కలిగి ఉండాలని రెడ్ క్రాస్ లాంటి సంస్థలలో సమాజసేవ కార్యక్రమాలతో పాటుగా భవిష్యత్తుకు ఉపయోగపడే అంశాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేయడం, ఇందులో విద్యార్థులను భాగస్వాములు చేయడం చాలా అభినందన విషయమని కొనియాడారు. ప్రపంచ సైన్స్ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం , బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఈనెల 11న రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మినీ ఆడిటోరియం నందు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ట్రెజరర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, ఆర్గాన్ డొనేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ తదితరులు పాల్గొన్నారు. మన దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవయవదానంపై సమాజంలో ఎలా అవగాహన కల్పించాలి- అందులో విద్యార్థుల పాత్ర అనే అంశంపై తెలుగు, ఇంగ్లీష్ మద్యమాలలో ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీలలో ప్రైవేట్ పాఠశాలల తరఫున తెలుగు మాద్యమంలో శ్రావణి, గురురాజా స్కూలు ప్రథమ, దీక్షిత గుడ్ షెఫర్డ్ స్కూల్ స్కూల్ ద్వితీయ, సునయన జ్యోతి సీబీఎస్ఈ స్కూల్ కోవెలకుంట్ల తృతీయ, సమీరా గుడ్ షెఫర్డ్ స్కూల్ స్కూల్ కన్సోలేషన్, అలాగే ఇంగ్లీష్ మాద్యమంలో తేజస్విని గుడ్ షెఫర్డ్ స్కూల్ ప్రథమ బహుమతి, మనస్విని సంకల్ప్ స్కూల్ ద్వితీయ, ప్రణతి ఎల్ కె ఆర్ స్కూల్ తృతీయ, ఫాజిల్ మాస్టర్ స్కూల్ కన్సోలేషన్ సాధించగా, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో లిఖిత గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ ప్రథమ బహుమతి, ఆఫ్రిన్ ఏపీ మోడల్ స్కూల్ నంద్యాల ద్వితీయ, శ్రీకాంత్ బేతంచెర్ల గురుకుల పాఠశాల తృతీయ, నిరంజన్ ఏపీ మోడల్ స్కూల్ సిరివెళ్ల కన్సోలేషన్ ఇంగ్లీష్ మద్యమంలో సాధించారు.అలాగే తెలుగు మాద్యమంలో శేషాద్రి గురుకుల పాఠశాల బేతంచెర్ల ప్రథమ, హరిస్మిత గురుకుల పాఠశాల నెరవాడ, ద్వితీయ, జయలక్ష్మి ఎస్ పిజి స్కూల్ తృతీయ, లాస్య ఈర్నపాడు జడ్పీ స్కూల్ కన్సోలేషన్ సాధించారు.పర్యావరణ పరిరక్షణలో కృత్రిమ మేధాపాత్ర అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీలలో రాజేష్ సిరివెళ్ల మోడల్ స్కూల్ ప్రథమ, నిశాంత్ నాయక్ బేతంచర్ల, గురుకుల పాఠశాల ద్వితీయ, నాగ వర్షిత, ఈర్నపాడు జడ్పీ స్కూల్ తృతీయ, ప్రభుత్వ బాలికల పాఠశాల నంద్యాల ముస్కాన్ కన్సోలేషన్ బహుమతులు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో సాధించగా, పల్లవి గురురాజ స్కూల్ ప్రథమ, ఉష గెలివి స్కూల్ ద్వితీయ బహుమతి, సుహానా శాంతినికేతన్ తృతీయ బహుమతి, సుమయ్య గుడ్ షెఫర్డ్ స్కూల్ కన్సోలేషన్ బహుమతులు సాధించారు.ఉపన్యాస పోటీలలో ప్రతిభ చూపిన స్కూల్ టాపర్ లందరికీ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.

## ప్రపంచ రెండవ డయాబెటిస్ రాజధాని భారతదేశం

### : డాక్టర్ హరినాధ రెడ్డి




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:
నవంబర్ 14 ప్రపంచ డయాబెటిస్ దినం పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల మరియు రావుస్ మహిళా డిగ్రీ కళాశాల నందు 150 మంది డిగ్రీ విద్యార్థులకు డయాబెటిస్ జబ్బు గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. డాక్టర్ సి మధుసూదనరావు ఐఎంఏ ఈ సభలో షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ హరినాథరెడ్డి,డాక్టర్ ఎస్ విజయబాబు షుగర్ వ్యాధి గురించి మాట్లాడారు. షుగర్ వ్యాధి రాకుండా ఉండాలి అంటే వ్యాయామం చేయడం, తక్కువ తినడం ,పనిచేయకుండా ఊరికనే బరువు పెరగటం ,చివరకు కలవరము, టెన్షన్ ,ఆత్రుత టెన్షన్ లేకుండా ఉండడం ఈ నాలుగు ఆయుధాలను షుగర్ వ్యాధిని అదుపులో ఉంచడానికి పనికి వస్తాయని చెప్పడం జరిగింది.కళాశాల చైర్మన్ అప్పారావు వైద్యుల నంద్యాల అసోసియేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు.